
కొలన్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలువురు యువకులు


నిజాంపేట్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొలన్ హన్మంతరెడ్డి


భవ్యాస్ ఆనంద్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న కొలన్ హన్మంతరెడ్డి

ఈసారి కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి

- ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు
- హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ఓటర్లకు అవగాహన


కొలన్ హన్మంతరెడ్డిని గెలిపించాలని కోరుతున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

నిజాంపేట్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి తన దైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. బస్తీ, కాలనీల్లో విస్తృస్థాయి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమలు చేయనున్న ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల మద్దతు కూడగడుతున్న హన్మంతరెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు మద్దతుగా ప్రచారాన్ని ఉధృతం చేశారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ కాకతీయహిల్స్ పరిధి అజయ్ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్‌లతో హన్మంతరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనను గెలిపిస్తే స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈసారి కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నగేష్, మురళి, అబ్బూరి సాయి, ప్రసన్న కుమార్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన యువకులు..

◆ హన్మంతరెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు నిజంపేట్ ఇందిరమ్మ కాలనీలో ప్రచారం నిర్వహించగా పలువురు యువకులు పార్టీలో చేరారు. సీనియర్ నాయకుడు కోలన్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గోపీనాథ్, సురేష్, శివరాజ్, సాయికుమార్ తదితరులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, ప్రవీణ్ రెడ్డి, మహిపాల్, సత్తి రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, క్రాంతి, కుమార్ యాదవ్ ,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భవ్యాస్ ఆనంద్ అపార్ట్‌మెంట్, ఈశ్వర్ విల్లాస్‌లలో హన్మంతరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

హన్మంతరెడ్డిని ఆశీర్వదించండి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

◆ కుత్బుల్లాపూర్ ప్రాంత పీజేఆర్‌గా కొలన్ హన్మంతరెడ్డిని గెలిపిస్తే మీకు ఎప్పుడు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ. పేదల మనిషిగా పేరొందిన హన్మంతరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు.

◆ బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులకు ఓటేస్తే భూకబ్జాలు, బెదిరింపులు తప్పవన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే కొలన్ హన్మంతరెడ్డి కావాలో ప్రజలను పీడించే వారు కావాలో నిర్ణయించుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తమ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత హన్మంతరెడ్డి తీసుకుంటారని చెప్పారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి భారీ విజయాన్ని అందించాలని అభ్యర్థించారు.

కుత్బుల్లాపూర్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి


ఈశ్వర్ విల్లాస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న హన్మంతరెడ్డి



దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

దుండిగల్: ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పోస్టర్లు ఏర్పాటు చేశారు. దీనిపై ఆయన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సైదులును కలిసి ఫిర్యాదు చేశారు. పోస్టర్లు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ బ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మద్దికుంట నవీన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి అరుణ్‌రెడ్డి ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

ఇంటింటికీ ఓటర్ స్లిప్‌ల పంపిణీ


ఓటర్లకు స్లిప్‌లను పంపిణీ చేస్తున్న ఎన్నికల సిబ్బంది

సుభాష్‌నగర్: ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఓటర్ లిస్టులు ఇచ్చే పనిలో జీహెచ్ఎంసీ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఆయా వార్డుల్లో సిబ్బందిని కేటాయించి ఇంటింటి తిరుగుతూ ఓటర్ స్లిప్పులను పంచి పెడుతున్నారు. కొంతమంది ఉన్న అడ్రస్ నుంచి వేరే చోటికి వెళ్లడంతో కొంత ఇబ్బంది పరిస్థితి నెలకొంది అని సిబ్బంది పేర్కొంటున్నారు.

ముగిసిన వర్క్‌షాప్

సుభాష్‌నగర్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంబీఏ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన యాట్రిబ్యూట్ ఫర్ హై ఫెర్‌ఫార్మెన్స్ వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీన్ డాక్టర్ వీఎస్‌కె రెడ్డి మాట్లాడుతూ... వర్క్‌షాప్‌లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను మెరుగు పర్చుకోవడానికి దోహదపడతాయన్నారు. ఇలాంటి వర్క్‌షాప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మోటీవేషన్ స్పీకర్ నాగ ప్రసాద్ విద్యార్థులకు పలు విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, ఎంబీఏ హెచ్‌ఓడీ నవీన్‌కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న వైజ్ఞానిక ప్రదర్శనలు


నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సుభాష్‌నగర్: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయని కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ శివకుమార్ అన్నారు. శనివారం దూలపల్లి జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మినీ సైన్స్‌ఫెయిర్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిర్వాహకులు విద్యార్థులకు కావల్సిన పరికరాలను అందించి సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. మానవ అస్తిపంజరం, శరీర భాగాలు, వాటి పనితీరు, సైన్స్ సంబంధించిన నమూనాలు ఆకట్టుకున్నాయి.

నేడు వనభోజనాలు

చింతల్: కార్తీకమాసం మొదటి ఆదివారం పలు కుల సంఘాల ఆధ్వర్యంలో వన భోజన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆయా కులసంఘాల నేతలు సిద్ధమయ్యారు. హెచ్‌ఎంటీ కాలనీలోని వేంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలోని హరిహర క్షేత్రంలో ఆదివారం ఉదయం శెట్టి బలిజ వన భోజన మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి శెట్టి బలిజ నేతలతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు సైతం హాజరుకానున్నారు. అదేవిధంగా హెచ్‌ఎంటీ కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో భాగ్యనగర్ కొప్పుల వెలమ సంఘంతో పాటు పలు కుల సంఘాల ఆధ్వర్యంలో వనభోజనాలకు సిద్ధమయ్యింది.

గుడిసెలోకి దూసుకెళ్లిన లారీ

జీడిమెట్ల: లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుడిసెలోకి దూసుకెళ్లింది. ఈ సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం ఓ లారీ గండిమైసమ్మ నుంచి బాలానగర్ వైపు వస్తోంది. లారీ జీడిమెట్ల బస్‌డిపో సమీపానికి చేరుకోగానే బ్రేకులు ఫెయిల్ కావడంతో లారీ రోడ్డు పక్కనే ఉన్న గుడిసెలకు ఢీకొట్టి ఆగిపోయింది. ఈ ఘటనలో గుడిసెలో ఉన్న వ్యక్తి గాయపడగా అతడిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటే వజ్రాయుధం

'సాక్షి', భాగ్యరథి కళాశాలల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ





రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విద్యార్థులు నినదించారు. ఓటు విలువను చాటి చెప్పారు. శనివారం 'సాక్షి'మీడియా, భాగ్యరథి జూనియర్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో 'ఓటు హక్కు వినియోగించుకుందాం – ప్రజాస్వామ్యం కాపాడుకుందాం'అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చింతల్, కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారి గుండా ర్యాలీగా బయలుదేరి అందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల డైరెక్టర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. – జీడిమెట్ల


వివేకానంద్‌ను సత్కరిస్తున్న ఎరుకల సంఘం సభ్యులు


రాజారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురు నేతలు

సంక్షేమం, అభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యం

- కుత్బుల్లాపూర్ అభ్యర్థి కేపీ వివేకానంద్
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థన


నిజాంపేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


బండారి లేఅవుట్‌లో పార్క్ నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో స్థానికుల హర్షం

కుత్బుల్లాపూర్: ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరుకునేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్ అన్నారు. షాపూర్‌నగర్‌లోని ఎంజెఎస్ గార్డెన్స్‌లో తెలంగాణ ఎరుకల సంఘం గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఎరుకల ఆత్మగౌరవ సభను నిర్వహించారు. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఎరుకల అభివృద్ధి కోసం రూ.60 కోట్ల నిధులతో ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను వచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అందిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, గ్రేటర్ అధ్యక్షుడు రాస్తపురం సత్యనారాయణ, బిజిలి ఎల్లేశ్, రవికుమార్, మల్లేశ్, పోచయ్య, నాగులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్‌నగర్‌కు చెందిన వై.రాజారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వివేకానంద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగరాజు, ప్రతాప్. సురేశ్, రామ్‌కోటి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ బీఆర్‌ఎస్ అభ్యర్థి వివేకానంద్‌కు మద్దతు తెలుపుతూ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ఈస్ట్, వెస్ట్, రాఘవేంద్ర కాలనీ, దుర్గా ఎస్టేట్స్, ఎంఎన్‌రెడ్డి కాలనీ ఫేస్–2 సంక్షేమ సంఘాల సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.

◆ జగద్గిరిగుట్ట డివిజన్ నాయకులు సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో రింగ్ బస్తీకి చెందిన పలువురు యువకులు, మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

◆ తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు రాష్ట్ర కోఆర్డినేటర్ బొమ్మ ఎల్లా గౌడ్‌ల ఆధ్వర్యంలో వివిధ పరిశ్రమల కార్మికులు వివేకానంద్‌ను కలిసి మద్దతు ప్రకటించారు.

◆ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్ వాసు సమర్పణలో గాయకుడు గజల్ వినోద్ రూపొందించిన ‹రండి... రండి... రండి... కారు గుర్తుకు ఓటేద్దాం... వివేకన్నను గెలిపిద్దాం› పాటను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ నాయక్ నగర్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్, సుబ్బారావు, అడప శేషు, పి. రామకృష్ణ, వి. ఆంజనేయులు, ఎస్పీఎన్ చారి, సత్యనారాయణ, శ్రీనివాస్, ఏ. వెంకటరత్నం, వీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

◆ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ భవ్యాస్ ఆనంద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి వివేకానంద్ హాజరయ్యారు. అదే విధంగా 9వ డివిజన్ కార్పొరేటర్ రజితా రవికాంత్ ఆధ్వర్యంలో టీడీపీ, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అడుసుమిల్లి శశికాంత్ చౌదరి, ఫణీంద్ర చౌదరి, కమ్మ శ్రీనివాస్ చౌదరి, ఆవుంగి శివరాం, రాజేశ్వరి రెడ్డి, సీత, వైశాలి, శశికళ, ఝాన్సీ, వాణి, లక్ష్మీ చటర్జీ, ఉమాలత, బుచ్చిబాబు పార్టీలో చేరగా నిజాంపేట మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.


వివేకానంద్‌కు తీర్మాన పత్రాలు అందజేస్తున్న పలు సంక్షేమ సంఘాల సభ్యులు


ఎంఎస్ వాసు రూపొందించిన పాటను ఆవిష్కరిస్తున్న వివేకానంద్

గెలిపిస్తే రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరిస్తా

- కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్
- లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని హామీ




సూరారం బస్టాప్‌లో జరిగిన బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు హాజరైన జనం, మాట్లాడుతున్న కూన శ్రీశైలంగౌడ్

కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థన




నిజాంపేట్ బండారి లేఅవుట్‌లో ప్రచారంలో పాల్గొన్న శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: తొమ్మిదేళ్ల పాటు కుత్బుల్లాపూర్ ప్రాంత ప్రజలను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మోసం చేశారని... మరోసారి ఓటేస్తే స్థానిక అభివృద్ధి ఆగమవుతుందని బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శనివారం బీజేపీ స్ట్రీట్ మీటింగ్‌లో భాగంగా సూరారం బస్టాప్‌లో శ్రీశైలంగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూరారం కాలనీ సర్వే నం.107 నెలకొన్న రిజిస్ట్రేషన్ల సమస్యపై ఎమ్మెల్యే దొంగ హామీలిచ్చారని విమర్శించారు. తనను గెలిపిస్తే రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరించి, పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తొస్తారని అన్నారు. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే తనను ఆశీర్వదించాలన్నారు.

◆ సుభాష్‌నగర్ డివిజన్, పాండు బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు భూసిరెడ్డి వాణి, ఏపూరి వినోద తమ అనుచరులతో కలిసి కూన శ్రీశైలంగౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. నిర్మల, సరితా, కౌసల్య, సంధ్య, శివ, దేవేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, మారుఫ్, ఉస్మాన్, యశ్వంత్‌రెడ్డి, సాయి తదితరులు పార్టీలో చేరగా వారికి బీజేపీ కండువాలు కప్పారు.

◆ నిజాంపేట్ బండారి లేఅవుట్‌లో పర్యటించిన శ్రీశైలంగౌడ్ స్థానికంగా నెలకొన్న వరద ముంపు సమస్యను పరిష్కరిస్తానని, వచ్చే ఎన్నికల్లో తనకు గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు.

◆ గాజులరామారం డివిజన్ చెన్నకేశవ రెడ్డి నగర్, యండమూరి లేఅవుట్, మల్లారెడ్డినగర్, శ్రీరామ్ నగర్‌లలో కూన శ్రీశైలంగౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తానని శ్రీశైలంగౌడ్ హామీ ఇచ్చారు.


ఎన్నికల ప్రచారంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు


జనసేన నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, సూరారంలలో స్ట్రీట్ కార్నర్ సమావేశం

జీడిమెట్లలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి కూన శ్రీశైలంగౌడ్ హాజరై కమలం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సమావేశానికి జీడిమెట్లలోని పలు బస్తీల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై శ్రీశైలం గౌడ్‌కు బ్రహ్మారథం పట్టారు. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బలరామ్, సీనియర్ నాయకులు వేముల రమేష్, అరవింద్, బాలప్ప, ఏటీఎం నర్సింగ్‌రావు, రాజు, కళ్యాణ్, సతీష్ గౌడ్, సాయి, ఝాన్సీ, మహిపాల్ రెడ్డి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

◆ మంత్రి కేటీఆర్ సూరారం ప్రాంతాన్ని దత్తత తీసుకుంటానని చెప్పి ఐదేళ్లు కావస్తున్నా ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించే బీజేపీని మద్దతు ఇచ్చి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థిచారు. కార్యక్రమంలో డా. ఎస్.మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

